## క్లుప్తంగా

### ఉపాధ్యాయుడికి స్ఫూర్తి అవార్డు



అవార్డు అందుకుంటున్న మౌలాలీ

కల్లూరురూరల్: మండల పరిధిలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎండీ.మౌలాలీకి అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ యు.ఉమేష్‌కుమార్ ఉపాధ్యాయ స్ఫూర్తి అవార్డు అందజేశారు. పేద విద్యార్థులకు పదోతరగతి వార్షిక పరీక్షల కోసం ప్రేరణ, అవగాహన తరగతులు నిర్వహిస్తున్నందుకు, గ్రామీణ విద్యార్థులకు సాంఘిక దురాచారాలు వాటి ప్రభావం, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించి చైతన్యం కలిగించినందుకుగాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయిలో ఉపాధ్యాయ స్ఫూర్తి అవార్డు బహుకరించారు. ఈ కార్యక్రమంలో శారద ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్, స్కిల్ డెవలప్‌మెంట్ సీఈఓ మనీష్ జిందాల్ పాల్గొన్నారు.

### కోల్‌మైన్స్ సోషల్ మీడియా కార్యదర్శిగా రావి



సత్తుపల్లి: సింగరేణి కోల్ మైన్స్ సోషల్ మీడియా కార్యదర్శిగా సత్తుపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు రావి నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ ఆల్ ఇండియా అధ్యక్ష, కార్యదర్శులు సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### నిషేధాలు కాదు.. అభివృద్ధి చేయండి

కారేపల్లి: మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీ కోటమైసమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో హలాల్ నిషేధమని అన్యమతస్తులు హలాల్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఫ్లెక్సీ ఏర్పాటు చేయటం సరైన పద్ధతి కాదని, నిషేధాలు కాకుండా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కారేపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలయానికి మతాలకు అతీతంగా భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని, అధికారులు, కొందరి మెప్పు పొందేందుకు, వర్గ విభేదాలు సృష్టిస్తూ వివాదాలకు కారణమవుతున్నారన్నారు.

### బహుజన సేవా సమితి కార్యాలయం ప్రారంభం


మాట్లాడుతున్న బాలకృష్ణ

తల్లాడ: బహుజన సేవా సమితి కార్యాలయాన్ని మండలకేంద్రంలో ఆదివారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మోదుగు బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... మండలంలోని బడుగు బలహీన వర్గాలకు సేవ చేసేందుకు ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, చిన్న యేసు, రుక్కినమ్మ, దశరథ్‌నాయక్, పొన్నం కృష్ణయ్య, ఆశీర్వాదం, మేడి బసవయ్య, శ్రీనువాసరావు పాల్గొన్నారు.

### సింహగర్జనను జయప్రదం చేయండి

కారేపల్లి: డిసెంబర్ 15న హైదరాబాద్‌లో జరిగే మాలల సింహగర్జన మహాసభకు మాలలు తరలివచ్చి విజయవంతం చేయాలని మాలమహానాడు మండల అధ్యక్షుడు సోమందుల రాములు అన్నారు. మండలంలోని సింగరేణి గ్రామంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మైప వీరయ్య, ఉపాధ్యక్షులుగా తులిసిమొగ్గ శ్రీరాములు, ప్రధానకార్యదర్శిగా సోమందుల బాలకృష్ణ, కార్యదర్శిగా కందుకూరి సురేష్, కోశాధికారిగా పిట్టల నాగరాజు, కార్యదర్శి సభ్యుడిగా తొగర శ్రీను లను ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడు బిందె రమేష్, బోగిళ్ల వెంకటేశ్వర్లు, తలారి దేవప్రకాశ్, తొగర రాంబాబు, చంద్రప్రకాశ్, తొగర రమేష్, చెవుల చందు, మేదరి టోనీవీరప్రతాప్, పాక్కిలి యుగేందర్, సోమందుల వెంకటేశ్వర్లు, చెవుల అనిల్, తొగర వీరభద్రం, తొగర పోతయ్య, మేదరి వెంకన్న, తడికమళ్ల లింగయ్య, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు

- అరకొర సౌకర్యాల నడుమ నిర్వహణ
- పక్కా భవనం లేక ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు


అద్దె భవనంలో నిర్వహిస్తున్న ముదిగొండలోని గ్రానైట్‌కాలనీ 4వ సెంటర్ అంగన్‌వాడీ కేంద్రం

ముదిగొండ: ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నప్పటికీ వాటిని అందించే అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రం సౌకర్యాలు అరకొరగానే ఉన్నాయి. అద్దెభవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు సరైన సౌకర్యాలతో అలమటిస్తున్నాయి. కేంద్రాలను నిర్వహించేందుకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లోనే నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. సొంత భవనాల్లో నిర్వహించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా అనేక సమస్యల కారణంగా ఆ భవన నిర్మాణాలు పూర్తి కాలేదు. దీంతో అద్దె భవనాల్లో సరైన సదుపాయాలు లేక పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఒకింత అసౌకర్యానికి గురవుతున్నారు. దీని కారణంగా చాలామంది పౌష్టికాహారం ఇళ్లకు తీసుకెళ్తున్నారు.

**తప్పని తిప్పలు..**

అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు లేక, అద్దె భవనాల్లో చాలీచాలని సౌకర్యాల నడుమ నిర్వహిస్తున్నారు. అయితే అద్దె భవనాల్లోనే అత్యధిక కేంద్రాలను నిర్వహిస్తుండడంతో కేంద్రాల నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. అద్దె భవనాల్లో నిర్వహించే కేంద్రాలకు భవనం చుట్టుపక్కల ఖాళీ ప్రదేశం లేకపోవడం, చిన్నచిన్న గదులుకావడంతో పిల్లలు ఉండలేని పరిస్థితి నెలకొంది. అద్దె భవనాలు కావడంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో మంచినీరు కూడా దొరకని పరిస్థితి ఉంది. నీటి వసతి లేక ఆయాలు కేంద్రం నుండి బయటకు వెళ్లి నీరు తీసుకురావాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

**నిధులు మంజూరు చేసినా..**

అద్దె భవనాల్లో నిర్వహించే అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినప్పటికీ వాటిని నిర్మించేందుకు మోక్షం కలగడం లేదు. ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మించి నిర్వహించాలని ప్రభుత్వం సూచించింది. అంతేకాకుండా ఉపాధి హామీ కింద కొంత నిధులను, స్త్రీ, శిశు సంక్షేమశాఖ ద్వారా కొంత నిధులను విడుదల చేసినా విద్యాశాఖ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించేందుకు పాఠశాలల్లో స్థలాలను చూపించకపోవడంతో నిర్మాణాలు ముందుకుసాగడం లేదు. కాగా నియోజకవర్గంలో రెండేళ్ల క్రితం 122 అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించేందుకు అధికారులు స్థలం చూపించడం, నిర్మాణ పనులకు అవసరమైన అనుమతులు మంజూరు చేసినప్పటికీ వాటి నిర్మాణం ఇంత వరకు జరగలేదు. ఇకనైనా అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించి, సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుకుతున్నారు.

**నియోజకవర్గంలో ఇలా..**

మధిర నియోజకవర్గంలో ఆరు నెలలనుంచి మూడేళ్ల చిన్నారులు 6,133 మంది, 3 నుంచి 6 ఏళ్ల మధ్య పిల్లలు 5,125 మంది ఉన్నారు. గర్భిణులు 1,367, బాలింతలు 1,201 మంది ఉన్నారు. నియోజకవర్గంలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ మండల్లాలోని 336 అంగన్‌వాడీ కేంద్రాలకుగాను 213 కేంద్రాలకే సొంత భవనాలున్నాయి. మిగిలిన వాటిలో 47 కేంద్రాలు అద్దె భవనాల్లో, 76 ప్రాథమిక పాఠశాలల్లోని గదుల్లో నిర్వహిస్తున్నారు. అరకొర సౌకర్యాల మధ్య నడుస్తున్నాయి. అద్దె భవనాల్లో కేంద్రాలను నిర్వహించడం వల్ల ఇక్కడ అనుకూలంగా ఉండటం లేదంటూ పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీని కారణంగా చాలామంది పిల్లలను కూడా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించేందుకు ఆసక్తి చూపించడం లేదు.

**ఏళ్ల తరబడి అద్దె భవనంలోనే..**



అద్దె భవనంలోనే పిల్లలకు ఆటపాటలతో పాటు పోషకాహారం అందిస్తు అన్ని సౌకర్యాలు కల్పించలేకపోతున్నాం. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని పక్కా భవనం నిర్మిస్తే పిల్లల సంఖ్య కూడా పెంచడానికి అనుకూలంగా ఉంటుంది. ఆట స్థలం లేక చిన్నారులకు ఇబ్బందికరంగా ఉంది. ఏళ్ల తరబడి అద్దె భవనంలోనే విధులు నిర్వహిస్తున్నాం.

– వెంపటి పుష్పలత, అంగన్‌వాడీ టీచర్

**స్థలాలుంటే ప్రభుత్వ అనుమతులు..**

అద్దె భవనాల సమస్య ప్రభుత్వ దృష్టిలో ఉంది. స్థలాలు లేకపోవడం, నిధులు మంజూరు కాకపోవడంతో పూర్తి చేయలేకపోతున్నారు. అయినా అద్దె భవనాలు, మరికొన్ని ప్రభుత్వ స్కూళ్లల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగానే నిర్వహణ బాధ్యులు చేపడుతున్నారు. సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాల్లో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. అద్దె భవనాల్లో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు ఇబ్బంది కలగకుండా చూస్తాం.

– ఏసీడీపీఓ, శారదకాంతి

# సర్వే పక్కాగా నిర్వహించాలి


సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమనేటర్లు

సత్తుపల్లి టౌన్: సమగ్ర ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబు సూచించారు. సత్తుపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న సర్వేను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... మున్సిపాలిటీలోని 23 వార్డులకు గాను, 97 బ్లాకులుగా విభజించి, 97 మంది ఎన్యూమరేటర్లతో సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రతీ కుటుంబం నుంచి సమగ్ర వివరాలు సేకరించాలన్నారు. నెలాఖరులోగా పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకుసాగుతున్నట్లు పేర్కొన్నారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కల్లూరురూరల్: మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం అందజేశారు. ఏఎంసీ డైరెక్టర్ లింగబోయిన పుల్లారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇనుపనూరి ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ కుక్కా నాగమ్మ, నాయకులు బాబూరావు, నాగేశ్వరరావు, నెల్లూరి జగదీష్, సీతారాములు పాల్గొన్నారు.

### రోహిణీ నక్షత్ర పూజలు


పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

సత్తుపల్లి టౌన్: పట్టణంలోని శ్రీ గీతా జ్ఞానమందిరంలో గల పార్థసారథి స్వామివారి ఆలయంలో ఆదివారం స్వామివారి తిరునక్షత్రమైన రోహిణీ నక్షత్రం సందర్భంగా నవకలశ స్థాపన పూజలు చేశారు. శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, భగవద్గీత పారాయణం విశేషపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గుడివాడ వెంకటేశ్వరరావు, కొత్తూరు రాజా, తిరునగరి వెంకటనర్సయ్య రాఘవయ్య, ఏపూరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

### కనీస వేతన చట్టం అమలుచేయాలి



మాట్లాడుతున్న రాంబాబు

కల్లూరు: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే స్వీపర్లకు కనీస వేతన చట్టం అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. విజ్ఞాన్ విద్యానికేతన్‌లో ఆదివారం జరిగిన స్వీపర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేతనాలను నేరుగా వారి బ్యాంక్ ఖాతాకు జమ చేయాలని, పని భారాన్ని తగ్గించాలని, అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధం లేకుండా వారిని పాఠశాలల్లో స్వీపర్లుగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా స్వీపర్ల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా షేక్ మలేఖ, కార్యదర్శిగా వేల్పుల కమల, గౌరవాధ్యక్షుడిగా వేము రాంబాబు, ఉపాధ్యక్షులుగా గొల్లమందల స్వరూపారాణి, కోశాధికారిగా ఎక్కిరాల మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దామాల దయాకర్, స్వీపర్లు కలావతి, నాగమణి, యశోద, విజయకుమారి, స్వరూపారాణి, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్– 3 పరీక్ష


బ్రౌన్స్ పార్మసీ కళాశాల వద్ద తనిఖీలు..


విజయ ఇంజనీరింగ్ కళాశాల గేటువద్ద ఆగిపోయిన అభ్యర్థులు

కొణిజర్ల: గ్రూప్–3 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఆది, సోమవారాల్లో మూడు పేపర్ల పరీక్ష నిర్వహిస్తుండగా మండలంలో మొత్తం 7 సెంటర్లు ఏర్పాటు చేశారు. 2,344 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా ఉదయం మొదటి పేపర్ 1,183 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం రెండో పేపర్‌కు 1,178 మంది హాజరయ్యారు. ఉదయం 9.30 గంటలలోపే లోనికి అనుమతిస్తారని పలువురు అభ్యర్థులు సమయం మించిన తర్వాత రావడంతో వారిని లోనికి అనుమతించలేదు. దీంతో వారు వెను దిరిగి వెళ్లిపోయారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏసీపీ రహమాన్ ఆధ్వర్యంలో వైరా సబ్‌డివిజన్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

### ఉచిత వైద్యశిబిరం


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వైరా: వైరాలోని సీపీఎం కార్యాలయం, బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో ప్రతీ నెల 3వ ఆదివారం జరిగే బోడేపూడి వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యులు చీకటి భారవి, బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, సుంకర సుధాకర్, నాగేశ్వరరావు, చింతనిప్పు చలపతిరావు, సమత, గుడిమెట్ల రజిత, రజిని, మోహన్‌రావు, చలపతిరావు పాల్గొన్నారు.

**గురుకుల విద్యాలయంలో..**

ఏన్కూరు: స్థానిక గురుకుల విద్యాలయంలో అపోలో, హోమియో, ఐఐహెచ్‌పీ, పూర్వ విద్యార్థులు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఎల్ హోమియో మెడికల్ కంపెనీ, అపోలో హోమియో రోటరీనగర్ సహకారంలో రూ.1 లక్ష విలువైన మందులను 600 మంది విద్యార్థులకు అందజేశారు. ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాస్‌రెడ్డి, వైద్యులు ఎస్‌వి.స్వామి, మారేబాబు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు నిర్మాణం చేపట్టాలి


ఆందోళన చేపడుతున్న గ్రామస్తులు

ముదిగొండ: ముదిగొండ– చిరుమర్రి వరకు రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ముదిగొండ గ్రామస్తులు ఆదివారం ఆందోళన చేపట్టారు. ఆరు నెలల నుంచి రోడ్డు మరమ్మతుల పేరుతో కంకరపరిచి వదిలేశారని, దీంతో వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని వాపోయారు. రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

### కల్యాణ మండపం ప్రారంభం

మధిర: మధిర రిక్రియేషన్ క్లబ్‌లో నిర్మించిన కల్యాణ మండపాన్ని క్లబ్ అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లతా జయకర్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, క్లబ్ సభ్యులు కట్టా గాంధీ, చావా రామకృష్ణ, చల్లా సత్యనారాయణ, లగడపాటి పుల్లారావు, మేడేపల్లి నాగేశ్వరరావు, గద్దం రమేష్, మోహన్‌రావు పాల్గొన్నారు.

# నెమ్మదిస్తున్న ధాన్యం కొనుగోళ్లు..


ధాన్యాన్ని పరిశీలిస్తున్న వెంకటవీరయ్య

తల్లాడ: గతేడాదితో పోలిస్తే కొనుగోలు కేంద్రాల్లో ఈ ఏడాది కొనుగోళ్లు నెమ్మదిగా నడుస్తున్నాయని, ధాన్యం ఇప్పటికే 50 శాతం చేతికొచ్చిందని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ మిల్లులను సకాలంలో కేటాయించకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం విక్రయించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తల్లాడ సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఆరబోసి ఉంచిన ధాన్యంను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 50 శాతం పంట కోతలు కోస్తే దానిలో 40 శాతం ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించుకున్నారని, దీనికి కారణం రైతులకు కావాల్సిన సౌకర్యాలను కల్పించకపోవడమేనన్నారు. గ్రామాల్లో సన్నరకం వడ్లను పండించిన రైతులకు రూ.500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం కేవలం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన వారికే ఆ బోనస్ వర్తిస్తుందనీ చెబుతున్నారని, ఇది రైతులకు నష్టం జరిగే విషయమన్నారు. రైతులకు బస్తాలు సరఫరా చేసి, వెంటనే కాంటా వేసి చిట్టీలను రైతులకిచ్చి మిల్లులకు తరలించే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సొసైటీ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, సొసైటీ ఉపాధ్యక్షుడు కటికి నరసింహారావు, నాయకులు డి.వెంకటేలాల్, ముప్వా మురళి, కేతినేని చలపతిరావు, కోటిరెడ్డి, రామిరెడ్డి, ఆశీర్వాదం, శ్రీనివాసరెడ్డి, జీవీఆర్, దేవేందర్, బ్రహ్మం, రాజశేఖర్‌రెడ్డి, వెంకటయ్య, సొసైటీ సీఈఓ నాగబాబు పాల్గొన్నారు.

**ఇరుముడి కార్యక్రమంలో పూజలు..**

కల్లూరు: కల్లూరులోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో ఆదివారం అయ్యప్పల ఇరుముడి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని పూజలు నిర్వహించారు. స్వాములు కాటేపల్లి రజనికాంత్, పోట్రు కిరణ్‌కుమార్, నాయకులు రాచమళ్ల నాగేశ్వరరావు, మేకల కృష్ణ, సింగిశా ప్రసాద్, బానోత్ కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాలి


కారేపల్లి: సభ్యత్వం అందజేస్తున్న హేమంతరావు


పెనుబల్లి: సభ్యత్వం అందజేస్తున్న ప్రసాద్

కారేపల్లి: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని భాగ్యనగర్‌తండా గ్రామంలో సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. గతప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయకుండా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. దేశ ఆర్థికవ్యవస్థ కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిందని, బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారాయని, ఆదాని, అంబానీల వంటి పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం, ప్రధాని మోదీ విదేశీ పర్యటనలు చేస్తున్నారన్నారు. దేశంలో నిరుద్యోగం, మత విద్వేషాలు పెరిగిపోయాయని, దేశ ఆర్థిక మూలాలు దెబ్బతుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి, నాయకులు ఇస్లావత్ బావ్‌సింగ్, మల్లేష్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

**సమస్యలపై నిరంతర పోరాటం..**

పెనుబల్లి : అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేసేది సీపీఐయేనని పార్టీ జిల్లా కార్యదర్శి పోట్రు ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని లింగగూడెం, గట్టుగూడెం గ్రామాల్లో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శతజయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా 2025లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, నాయకులు ఇటికాల రామకృష్ణ, నాయకులు పద్దం జోగయ్య, పుల్లయ్య, శ్రీను, శివ పాల్గొన్నారు.

# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి


ధాన్యాన్ని పరిశీలిస్తున్న రామలింగేశ్వరరావు

పెనుబల్లి: ఆరుగాలం కష్టించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని మండాలపాడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో సందర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్‌రావు, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

# సముచిత స్థానం కల్పిస్తాం..

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- ఘనంగా వనసమారాధనలు


కొణిజర్ల: వనసమారాధనలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కొణిజర్ల: ఆర్య వైశ్యులకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత కలిపించి వైరా ఏఎంసీ లో నామినేటె పదవి వచ్చేలా చేస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండలంలోని బొట్లకుంట మామిడి తోటలో ఆదివారం ఆర్య వైశ్య వన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుపర్తి చందర్‌రావు, సూరంపల్లి రామరావు, మిట్టపల్లి శ్రీనివాస్, కొణతం ఉమాశంకర్, అనుమోలు కృష్ణప్రసాద్, జవ్వాజి నాగేశ్వరరావు, చొడవరపు నరసింహారావు, పసుమర్తి సత్యం పాల్గొన్నారు.



వైరా: పూజలు చేస్తున్న ఆర్యవైశ్య సంఘం బాధ్యులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామ సమీపంలో గల మామిడి తోటలో ఆర్యవైశ్య సంఘం బాధ్యులు వనసమారాధన కార్యక్రమంలో నిర్వహించారు. మామిడి తోటలోని ఉసిరి చెట్టు వద్ద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. అనంతరం ఆటపాటలు, సాంస్కృతిక నత్యాలతో సందడి చేశారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్‌కుమార్, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణామూర్తి, నూకల వాసు, నాగి, సత్యం బాబు, రమణ, ప్రసాద్, శ్రీనివాసరావు ఉన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామంలో ఆర్యవైశ్యులు వనసమారాధన జరుపుకున్నారు. పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకుని విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చందర్‌రావు, మాజీ అధ్యక్షుడు వనమా సూర్యనారాయణ, గుండ్ల నరసింహమూర్తి, అచ్యుతుకు ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్కరించారు. నాయకులు ధూపకుంట్ల వెంకట అప్పారావు, కొప్పు పరమేశ్వరావు, అశోక్‌కుమార్, మున్నలూరి మురళీధర్, దూపగుంట్ల పుల్లారావు, కేతేపల్లి ఫణికుమార్ ఉన్నారు.

**మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో..**

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకుడు ఆర్‌జేసీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లేడిబోయిన గోపాలరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో యాసా మునేశ్వరరావు, గడల రామారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కట్ల రంగారావు, రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, నరసింహారావు, సైదులు, శివశంకరవరప్రసాద్, డాక్టర్ పెద్దమళ్ల సురేందర్, బండి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఎర్రుపాలెం: జమలాపురంలో..


కొణిజర్ల: మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో..

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎస్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

రవికుమార్ - 99499 27792
ఎస్. జయరాజు - 96528 68642